క్లుప్తంగా

22న మందసలో ఉచిత నేత్రవైద్య శిబిరం

మందస: మందస పట్టణంలోని సత్యసాయిబాబా మందిరం వద్ద ఈ నెల 22వ తేదీన ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు భగవాన్ సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు సోమవారం తెలిపారు. విజయనగరంలోనివెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆస్పత్రికి చెందిన వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చక్రపాణి



చక్రపాణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి రూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.చక్రపాణి రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు నాగభూషణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-17 జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడం ద్వారా ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కర్నూల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో నాగభూషణరావు పాల్గొంటారన్నారు. చక్రపాణిని హెచ్ఎం నాగభూషణరావు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, పీడీలు జగ్గమ్మ, రామిరెడ్డి అభినందించారు.

రైతులను ఆదుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతు నాయకులు

మందస: కరువుతో పంటలను నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మహేంద్ర, చైతన్య రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బి.పాపారావుకు సోమవారం నిర్వహించిన స్పందనలో వినతిపత్రాన్ని అందజేశారు. రబీకి వేరుశనగ, మినుము, పెసర, నువ్వు, సన్‌ఫ్లవర్ తదితర విత్తనాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బెస్త కామేశ్వరరావు, కొర్ల హేమారావుచౌదరి, ఉప్పాడ రాజారావు, జగన్నాథబెహరా ఉన్నారు.

రోడ్డు పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి ఎనిమిదో వార్డు కాళీమాతా ఆలయం వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వార్డు కౌన్సిలర్ పి.మధుమూర్తి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బలివాడ ప్రకాశరావు, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి ఉన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్: యువతి అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.లక్ష్మి సోమవారం తెలిపారు. టెక్కలి మండలం రావివలసకు చెందిన యువతి రిమ్స్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసింది. మరికొంతమందితో కలిసి బలగ కుమ్మర వీధిలో గదిని అద్దెకు తీసుకుని ఉండేవారు. అయితే వారిలో గొడవలు రావడంతో మరొకరితో కలిసి వేరే గదికి వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే ఈనెల 17వ తేదీన కుమార్తెకు తల్లి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. యువతితో కలిసి ఉంటున్న వారికి ఫోన్ చేయగా ఇంటికే వస్తున్నట్టు చెప్పి వెళ్లిపోయిందని తెలిపారు. అయితే ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించినట్టు ఎస్సై చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

30 మంది యువకులు రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని ఐదో వార్డు తాళ్లభద్ర గ్రామంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శిబిరంలో 30 యువకులు రక్తదానం చేశారు. ఐదో వార్డు కౌన్సిలర్ కర్రి మాధవరావు, యువజన అధ్యక్షుడు మామిడి రవితేజ, సత్యసాయి భజన మండలి అధ్యక్షులు కూర్మారావు, లలితాశ్రమ వ్యవస్థాపకులు సువ్వారి చిన్నికృష్ణ పాల్గొన్నారు.

శివ..శివ.. శంభో..

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలన్నీ భక్తులతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి..ఆలయాలకు వెళ్లి శివుడుకి అభిషేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. టెక్కలి మండలం రావివలస ఎండల మల్లికార్జునస్వామి ఆలయం శివనామస్మరణతో మార్మోగింది.



టెక్కలి: రావివలస ఎండల మల్లన్నకు శీర్షాభిషేకం చేస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం రూరల్:ఈదుపురం ఇందుకేశ్వర దేవాలయంలో భక్తుల పూజలు



కాశీబుగ్గ: పలాస మండలం సవరగోవిందపురం స్వయంభూలింగేశ్వరునికి భక్తుల అభిషేకాలు



కోటబొమ్మాళిలోని మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న సదాశివా ఫౌండేషన్ ప్రతినిధి గంగాధరరావు



కవిటిలో పూజలందుకుంటున్న చంద్రశేఖర స్వామి



కంచిలి: తలతంపర శివాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



సోంపేట: బారువ కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో క్యూలైన్లో భక్తులు



నందిగాంలోని ఉమాఅగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద భక్త జనం

ఎమ్మెల్యే అశోక్‌కు కనిపించని అభివృద్ధి

ఇచ్ఛాపురం రూరల్:

ఎన్నికలు సమీపిస్తున్న వేళలో కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లను దండుకునే టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు మండపల్లి పంచాయతీలో జరిగిన అభివృద్ధి కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందని సర్పంచ్ పిట్ట శశిరేఖ ఎద్దేవా చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండపల్లి పంచాయతీలో ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో కలసి బాబూ ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్- 2019వ సంవత్సరం తరువాత మండపల్లిలో ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా జరిగిందా అంటూ ప్రశ్నించడం సిగ్గుచేటుగా ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో తమ పంచాయతీలో పదికోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. సీసీరోడ్లు, ప్రభుత్వ, సామాజిక భవనాల నిర్మాణం, మంచినీటి బోర్లు ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిచిన అశోక్ మండపల్లి పంచాయతీ అభివృద్ధికి ఆయన కేటాయించిన నిధులు ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. తమ పంచాయతీ పూర్తి వివరాలతో తాను అభివృద్ధిని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఎమ్మెల్యే అశోక్‌కు ధైర్యం ఉంటే ఆయన ఏమిటి అభివృద్ధి చేశారో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మండపల్లి పంచాయతీలో జరిగిన అభివృద్ధిని తాను నిరూపించలేకపోతే సర్పంచ్ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అశోక్ చేసిన అభివృద్ధిని నిరూపించలేకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న సర్పంచ్ పిట్ట శశిరేఖ, నాయకుడు మామయ్యలు

కేటీ రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న కేటీ రోడ్డు విస్తరణ పనులను నాయకులు సోమవారం పరిశీలించారు. మున్సిపాలిటీ నిధులు రూ.4 కోట్ల రోడ్డు పనులు చేపడుతున్నారు. వీటిని వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు, 14వవార్డు కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, మున్సిపల్ విప్ శంకర్‌పండా, మొదలవలస మన్మథరావు, బదకల పులిరాజు పరిశీలించారు.


బాల్య వివాహాలను అరికట్టాలి

పలాస: బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల్లో అక్షరాస్యత శాతం పెరగాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో డి.శార్వాణి, సూపర్‌వైజర్లు సరస్వతి, లత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

సోంపేట: జింకిభద్ర ఉన్నత పాఠశాలలో సోమవారం బాలల హక్కుల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి, జీవించడం, చదువుకునే హక్కుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. ఆయన పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువయ్యాయి. రానున్న ఎన్నికల్లో కూడా మద్దతుగా నిలవాలని ప్రజాప్రతినిధులు కోరారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డులను అధికారులతో కలిసి నాయకులు ఆవిష్కరించారు.



కంచిలి: కేసరపడలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



కోటబొమ్మాళి: కిష్టుపురంలో మాట్లాడుతున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి



పలాస: బ్రాహ్మణతర్లాలో మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు



కాశీబుగ్గ: మొగిలిపాడులో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు



నందిగాం: పెద్దలవునిపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ ఏడోవార్డు మహిళలతో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ



సోంపేట: పాలవలసలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నిమ్మనదాస్



వజ్రపుకొత్తూరు రూరల్: చినవంకలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



టెక్కలి గ్రామ సచివాలయం-3 పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



టెక్కలి: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి



మందస: బహుమతులు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, ఎంపీటీసీ సభ్యురాలు కె.పార్వతి, గ్రంథాలయాధికారి రూపావతి పాల్గొన్నారు.

మందస: మందస గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. పలు పోటీల్లో విజేతలకు లైబ్రేరియన్ జె.విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, గిన్ని తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కంచి బెహరా బహుమతులు అందజేశారు.

నందిగాం: విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ సూచించారు. స్థానిక శాఖా గ్రంథాయలంలో లైబ్రేరియన్ ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఉన్నత పాఠశాల హెచ్ఎం హరిబాబు ఉన్నారు.



నందిగాం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: బహుమతులు అందజేస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: స్థానిక గ్రంథాలయంలో చిన్నారులకు తహసీల్దార్ బి.అప్పలస్వామి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు విజేతలకు బహుమతులు అందజేశారు. లైబ్రేరియన్ పోలయ్య, సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణాకర్ ఉన్నారు.

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి, నౌపడ గ్రంథాలయాల్లో జరిగిన కార్యక్రమంలో విజేతలకు జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి బహుమతులు అందజేశారు. ఎంపీడీవో ప్రేమలీల, లైబ్రేరియన్ రామకృష్ణ, రూపవతి ఉన్నారు.



సంతబొమ్మాళి: బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి తదితరులు

సంక్షేమ సారథికి మద్దతివ్వండి

కోటబొమ్మాళి: పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడుతున్న సంక్షేమసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్దతుపలకాలని పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి అన్నారు. టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆధ్వర్యంలో రేగులపాడు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, దువ్వాడ హైంధవి, సర్పంచ్ పేడాడ విలాస్, పంగ చందరరావు, తర్ర కామినాయుడు, గూట్ల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు దుంగ శ్రీదేవి, బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, ఎంఎల్‌వో తారకేశ్వరరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, ఎస్.నారాయణరావు పాల్గొన్నారు.



బ్రోచర్లను అందజేస్తున్న బాడాన మురళి తదితరులు

ప్రతి కుటుంబానికి సంక్షేమం వర్తింపు

- టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- తొలుసూరుపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. తొలుసూరుపల్లిలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ గడచిన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, బగాది రామకృష్ణ, చింతాడ అప్పన్న, ధర్మా, శిమ్మారావు, నర్సింహమూర్తి, శ్రీను, టి.సూర్యం ఉన్నారు.

అన్నసమారాధనలో జెడ్పీ చైర్‌పర్సన్

కంచిలి: జోలగోవిందపురంలోని శివాలయం ఆవరణలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో ఆధ్వర్యంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. ముందుగా శివునికి ప్రత్యేక పూజలు జరిపారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ హృషికేష్ పాత్రో, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ, ఎంఈఓ ఎస్.శివరాంప్రసాద్ ఉన్నారు.



సహపంక్తి భోజనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సంక్షిప్తంగా...

కూరగాయల విక్రయం ప్రారంభం



కూరగాయలను అమ్ముతున్న రైతులు

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేసిన కూరగాయల్ని రైతులే నేరుగా అమ్మే ప్రక్రియ సోమవారం కంచిలిలో సంబంధిత యంత్రాంగం ప్రారంభించింది. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా అమ్మకాలు చేపట్టారు. ప్రతీ సోమ, శనివారాల్లో రైతులే నేరుగా వచ్చి విక్రయిస్తారని మండల యాంకర్ టి.శివానందం వెల్లడించారు. ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగం పరిశీలన

సోంపేట: పలాసపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన పంట కోత ప్రయోగాన్ని జాతీయ నమూనా సర్వే సంస్థ సీనియర్ సర్వే అధికారి కె.వి.సురేష్‌కుమార్ పరిశీలించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నమూనా క్షేత్రంలో శూన్య దిగుబడి వచ్చినట్లు నిర్ధారించారు. వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి, స్థానిక సహాయ గణాంకాధికారి రమ్య, గ్రామరెవెన్యూ అధికారి చంద్రకళ పాల్గొన్నారు.



పలాసపురంలో నిర్వహిస్తున్న పంటకోత ప్రయోగం

విత్తనాలు అందజేత..

ప్రభుత్వం రాయితీ పై అందజేస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పాలవలస గ్రామంలో రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి, వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు పాల్గొన్నారు.